


## నూతన జాయింట్ కలెక్టర్‌గా పదవి బాధ్యతలు



**నెల్లూరు అర్బన్,మార్చి6,ప్రబాతవార్త :** జిల్లాలో రెవెన్యూ,రీసర్వే సమస్యలు పరిశీలించడానికి చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ వెల్లడించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్‌లో నూతన జాయింట్ కలెక్టర్ పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ,భూ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన జాయింట్ కలెక్టర్ 2020 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందినవారు.సేతు మాధవన్ తమళినాడు రాష్ట్రం క్రిష్ణగిరికి చెందినవారు.ఆయన గతంలో ప్రకాశం జిల్లాలో ట్రైనింగ్ కలెక్టర్‌గా,మార్కాపురం సబ్‌కలెక్టర్‌గా పనిచేశారు.రాష్ట్రం ఎంఎస్‌ఎంఐ శాఖలో సీఈఓగా పనిచేస్తూ బదిలీపై నెల్లూరు జిల్లాకు జాయింట్ కలెక్టర్‌గా నియమించడం జరిగిందన్నారు.

## జడ్‌పీలో ఎన్నికలపై నేడు మీడియాకు వర్క్‌షాప్

**నెల్లూరు అర్బన్,మార్చి6,ప్రబాతవార్త :** ఏపీలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో బ్యూరో చీఫ్‌లకు అడ్వర్టైజ్మెంట్ మేనేజర్లకు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎం.హరినారాయణన్ నేడు వర్క్‌షాపు నిర్వహిస్తున్నారని పౌర సంబంధాల శాఖ అధికారి సదారావు ఓ ప్రకటనలో తెలిపారు.ఎన్నికల సంబంధించి ఎన్నికల కమిషన్ సూచనలు సలహాలు ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా,వివరిస్తారన్నారు.గురువారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1:00గంటల వరకు నూతన జిల్లా పరిషత్ కార్యాలయ,సమావేశ మందిరంలో జరుగుతుందని సదారావు ఓ ప్రకటనలో తెలిపారు.కావున ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా,బ్యూరో చీఫ్‌లు అడ్వర్టైజ్మెంట్ మేనేజర్లు,సోషల్ మీడియా ఏజెన్సీల మేనేజర్లు ఈ వర్క్‌షాపులో పాల్గొన్నాలని ఆయన తెలిపారు.

## రాష్ట్ర సబ్‌జూనియర్స్ బాక్సింగ్ పోటీల్లో నెల్లూరీయుల ప్రతిభ



**నెల్లూరు,మార్చి6 ప్రభాతవార్త-విద్య :** విశాఖపట్నంలో జరిగిన 3వ రాష్ట్ర సబ్‌జూనియర్స్ బాక్సింగ్ పోటీల్లో నెల్లూరు నగరానికి చెందిన ముగ్గురు క్రీడాకారులు పాల్గొని రెండు బంగారు, ఓ రజతపతకాన్ని సా ధించి ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన సూ రారెడ్డి వేదవ్యాస,దుర్గం సుమానస, సముద్రాల సునయన క్రీడాకారులను బుధవారం జిల్లా క్రీడాధికారి ఆర్‌కె. యతిరాజ్ ఆయన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో బాక్సింగ్‌కు కోచ్ లేకపోవటంతో బాక్సింగ్ పై క్రీడాకారులకు అవగాహన లేకుండా పోతుందన్నారు. ప్రస్తుతం కోచ్‌గా ఉన్న రామిశెట్టి విశ్వనాద్ ఆద్వ ర్యంలలో క్రీడాకారులకు ఉత్తమ శిక్షణ ఇవ్వటం జరుగుతుందని ప్రస్తుతం తమ క్రీడాకారులు బంగారు పతకా లు సాధించటం గర్వకారణమన్నారు. విజేతకలు జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి కృష్ణారెడ్డి, జాయింట్ సెక్రటరీ వెంకటేశ్వరావులు అభినందించారు. సుధీర్ కుమార్, విశ్వనాద్ తదితరులు పాల్గొన్నారు.

## జయహో బీసీ సభలో ప్రకటించిన టీడీపీ డిక్లరేషన్‌ను స్వాగతిస్తున్నాం



**నెల్లూరు టౌన్, మార్చి 6 ,ప్రభాతవార్త :** మంగళగిరిలో మూడు రోజుల క్రితం జరిగిన జయహో బీసీ సభలో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను బీసీ సంఘాలన్ని స్వాగతిస్తున్నామని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఒట్టూరు సంపత్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు నగరం మినీ బైపాస్ రోడ్డులోని జ్యోతిరావుపూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వివిధ రాజకీయ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పోలే దంపతుల విగ్రహాలకు సమ ర్పించి అక్కడి నుంచి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నగరంలోని నర్తకి సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకు న్నారు. ఈ ర్యాలీలో జిల్లాలోని దాదాపు 17 బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బైక్ ర్యాలీ విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా సంపత్‌యాదవ్ ఎన్టీఆ ర్ విగ్రహానికి వినతిపత్రం అందించిన అనంతరం మాట్లాడుతూ బీసీలకు గతంలో అన్ని విధాల పెద్దపీట వేసిందని దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అని ఆయన పేర్కొన్నారు. అందువల్లే బీసీల రాజకీయ హక్కుల సాధన కోసం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎన్టీ రామారావు విగ్రహం చేతిలో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. బీసీల కోసం చట్టభద్దత కల్పిస్తామని, బీసీలకు సబ్ ప్లాన్ నిధులు కేటాయిస్తామని తెలుగుదేశం పార్టీ డిక్లరేషన్‌లో పేర్కొన్న అంశాలన్నింటిని బీసీ సంఘాలన్నీ స్వాగతిస్తున్నాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు ప్రాధాన్యత కల్పించారని, చట్టసభల్లో కూడా బీసీలకు ప్రాధాన్యత తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాతే పెరిగిందని అందుకే బీసీల్లోని అధిక భాగం తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాతే పెరిగిందని అందుకే బీసీల్లోని అధిక భాగం తెలుగుదేశం పార్టీ వైపే ఉన్నారని ఈ నేపథ్యంలో ఈసారి బీసీల్లో రాజకీయ చైతన్యం పెరిగిందని చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన సీట్ల కేటాయింపు ఇవ్వాలని బీసీలు కోరుకున్నట్లు ఆయన చెప్పారు. కుల గణన చేపట్టి తద్వారా చట్టసభల్లో సీట్లు ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారని అయితే గతంలో తెలుగుదేశం పార్టీ బీసీల సాధికారిక సర్వే నిర్వహించి ఉన్నారని మళ్ళీ కొత్తగా చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంత మాత్రం లేదని ఆయన గుర్తు చేశారు. దీంతో బీసీలకు చిత్తశుద్ధి కనపడటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికేవైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో బీసీల కోసం రెండు స్థానాలు ప్రకటించడం జరిగిందని, కానీ తెలుగుదేశం పార్టీ కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా ప్రకటించకపోవడం తమలో ఆందోళన రేకెత్తిస్తుందని ఆయన అన్నారు. చట్టసభల్లో బీసీలు అడుగుపెడితే తాము ఏదైతే కోరుకుంటున్నామో చట్టసభల్లో కూర్చుని ఆ విధంగా సాధించేందుకు అవకాశం కల్పించాలని తెలుగుదేశం పార్టీని బీసీలు కోరుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులైన మాజీ మంత్రి నారాయణ, బీద రవిచంద్రలను ఇటీవల తమకు రాజకీయ ప్రాధాన్యతకల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగిందని ఈ నేపథ్యంలో వారు సానుకూలంగా స్పందించి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి బీసీలకు సరైన న్యాయం జరిగేటట్లు కృషి చేస్తామిన హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఇప్పటి వరకు ఒక్క సీటు కూడా తెలుగుదేశం పార్టీ బీసీలకు ప్రకటించకపోవడంతో తమలో ఆందో ళన అధికమై పూలే దంపతుల విగ్రహాలకు ఆనాడు బీసీలకు పెద్దపీట వేసిన ఎన్టీ రామారావు విగ్రహానికి తమ రాజకీయ ప్రాధాన్యత డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు. తాను పిలుపునిచ్చిన ఈ బైక్ ర్యాలీ కార్యక్రమానికి అధిక సంఖ్యలో జిల్లాలోని బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయడం పట్ల ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పీఎల్‌రావు, శ్రీరామ్, నాగేంద్ర, బొమ్మి కిషోర్, పలమాల శ్రీహరిరావు, జనార్ధన్, నాగేశ్వరరావు, జిల్లాలోని అన్ని కుల సంఘాల నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారని ఆయన తెలిపారు.

# నెల్లూరు జిల్లా క్లీన్ స్వీప్ చేస్తాం

**సీఎం జగన్ సంక్షేమ పాలన మా ధైర్యం**
**పుట్టినగడ్డకు రుణం తీర్చుకుంటా**

**ప్రజల నుంచి విశేష స్పందన**
**నెల్లూరు జిల్లాకు ఎయిర్ కనెక్టివిటి నా ప్రధాన లక్ష్యం**
**సంక్షేమంతోపాటు అభివృద్ధిలోనూ ముందంజలో రాష్ట్రషం**
**నెల్లూరు క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవంలో విజయసాయిరెడ్డి**



నెల్లూరు రూరల్,మార్చి6,ప్రభాతవార్త నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిదిలో పార్లమెంట్ స్థానంతోపాటు 7అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని అందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాలుగు సంవత్సరాల పదినెలల కాలంలో ప్రజలకు అందించిన సుపరిపాలనే కారణమని రాజ్యసభ సభ్యులు,నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త వి.విజయసాయిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు .నెల్లూరు పట్టణంలో రామ్మూర్తి నగర్‌లో బుధ వారం క్యాంపు కార్యాలయం ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ తాను నెల్లూరులో పుట్టానని,ఇక్కడే పెరిగానని,విద్యాభ్యాసం చేసానని తాను పుట్టిన గడ్డకు రుణం తీర్చుకునే అవకాశం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కల్పించారని సంతోషం వ్యక్తం చేశారు.నెల్లూరుకురోడ్డు,రైలు కనెక్టివిటీ ఉన్నప్పటికీ ఎయిర్ కనెక్టివిటీ లేదని,ఇక్కడ పరిశ్రమలు,ఆక్వా,వ్యవసాయ రంగ ఉత్పత్తులు ఎయిర్ కనెక్టివిటీ సదుపాయం కల్పించడంతో ఆ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నా రు.తానుపార్లమెంట్‌లో టూరిజం,ట్రాన్స్ పోర్టు,కల్చర్‌పార్లమెంటరీ కమిటీ చైర్మన్‌గా ఉన్నందుకు దగదర్తి ఎయిర్‌పోర్టు నిర్మాణానికి మరింతగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే నెల్లూరు జిల్లా వాసిగా ఇక్కడ పరిస్థితులపై తనకు పూర్తి అవగాహన ఉందని,త్వరలోనే తన ప్రణాళిక వెల్లడిస్తానని అన్నారు.వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలపై ఎంతో నమ్మకంతో ఉన్నారని,ఈ మేరకు కందుకూరు నుండి నెల్లూరు వరకు దారి పొడవునా ప్రజలు చూపించిన అభిమానమే అందుకు నిదర్శనమని అన్నారు.సంక్షేమంలో దూసుకుని వెళ్తున్న జగన్ ప్రభుత్వం అభివృద్ధిలో వెనుకబడిందని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని,గత చంద్రబాబు పరిపాలనతో పోల్చుకుంటే 2019-24మద్య జగన్మోహన్‌రెడ్డి అందించిన సుపరిపాలనలతో ప్రజలు తలసరి ఆదాయం పెరిగిందని సూచికలు చెబుతున్నాయని అన్నారు .ప్రజల కనీస అవసరాలు తీర్చి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వారి జీవన ప్రమాణాలు పెంచారని అన్నారు.

**ఐదేళ్ల అనుభవంతో రెట్టింపు సంక్షేమ పాలన.....** 2019నుండి 2024వరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందించిన సుపరిపాలన,అన్ని వర్గాల ప్రజలకు అందించిన సంక్షేమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని,ఐదేళ్ల అనుభవంలో రానున్న ఐదేళ్ల రెట్టింపు సంక్షేమం,అభివృద్ధి ప్రజలకు అందిస్తారని అందుకు ప్రజలు వైసీపీని ఆశీర్వదించాలని కోరారు.

**వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా ప్రశాంత్‌కిషోర్ అభిప్రాయం........** ప్రశాంత్ కిషోర్ వెల్లడించిన అభిప్రయానికి ఏమాత్రం లాజిక్ లేదని,స్వార్థప్రయోజనాలతో వ్యక్తపరిచిన సొంత అభిప్రాయం మాత్రమేనని,ఆయన అభిప్రాయాలకు లాజిక్,ఆధారాలు లేవన్నారు.రాష్ట్రంలో ప్రజలు ఎవ్వరూ అతని మాటలు విశ్వసించే పరిస్థితిలో లేరని అందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి చూపిస్తున్న అభిమానమే సాక్ష్యమని అన్నారు.మీడియా సమావేశంలో రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి,నెల్లూరు మేయర్ స్రవంతి,పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్‌రావు,తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరులో విజయసాయి రెడ్డికి ఘనస్వాగతం** నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయ కర్తగా ప్రకటించిన అనంతరం బుధవారం నెల్లూరుకు చేరుకున్న ఎంపీ విజయసాయిరెడ్డికి వైసీపీ నాయకులు,కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం సరిహద్దు ప్రాంతం ఉలవపాడు జాతీయ రహదారివద్ద కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త బుర్రామధుసూదన్ యాదవ్,ఇతర నాయకులు,గజమాలతో సత్కరించారు.అక్కడి నుండి ర్యాలీగా తరలివచ్చారు.అలాగే కావలి నియోజకవర్గం రుద్రకోట వద్ద ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి,ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయసాయిరెడ్డికి ఘనస్వాగతం పలికారు.అనంతరం దగదర్తి మండలం ఉలపాపాళ్ల గ్రామం వద్ద ఎమ్మెల్యే మేకపాటి విక్రంరెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.అనంతరం కోవూరు నియోజకవర్గం రాజుపాలెం ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికిన అనంతరం నెల్లూరునగర పరిధిలోని అయ్యప్ప దేవాలయం వద్ద పూజ నిర్వహించారు.అనంతరం భారీ ర్యాలీతో విజయసాయిరెడ్డి ఇతర నాయకులతో కలిసి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.

# జిల్లాలో పొగాకు కొనుగోళ్ళు ప్రారంభం

**మర్రిపాడు,మార్చి6,ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లాలోని డిసిపల్లి, కలిగిరి వేలం కేంద్రాల్లో బుధవా రం పొగా కు కొనుగోళ్ళు ప్రారంభ మయ్యాయి. డిసిపల్లి వేలం కేంద్రంలో పూజా కార్యక్రమాల అనంతరం 9. 45గంటలకు వేలం ప్రక్రియను స్థానిక వేలంకేంద్ర నిర్వహణాధికారి జి.రాజశేఖర్ ప్రారంభించారు. మర్రిపాడు క్లస్టర్ నుంచి 18బేళ్ళను వేలానికి అనుమతించారు. ఈబేళ్ళను వివిధ కంపెనీలు కేజీ 230 రూపాయల వంతున కొనుగోలు చేశాయి. మొదటిరోజు వేలంలో 2409. 1కేజీ బరువుగల 18బేళ్ళను 5,54,093రూపాయలకు వివిధ కంపెనీలు కొనుగోలు చేశాయి. ఈవేలంలో ఐటిసి 4బేళ్ళు, జిపిఐ 3, దక్కన్2, అలయన్స్1, మిగిలిన 8బేళ్ళను వివిధ కంపెనీలు కొనుగోలు చేశాయి. మొత్తంగా తొలిరోజు 12కంపెనీల ప్రతినిధులు వేలం ప్రక్రియలో పాల్గొన్నారు. ఒంగోలు రీజనల్ ఎక్స్‌టెన్షన్‌మేనేజర్ వి.దామోదర్, రైతుసంఘం నాయకులు గాలి నరసపనాయుడు, మూలి వెంగయ్య,



వెంగళరెడ్డి ,ఆరికట్ల జనార్ధన్‌నాయుడు,దామా సుబ్బారావు,వేలం కేంద్ర పరిధిలోని రైతులు, రైతు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నెల్లూరు వర్షాలకు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ నిధులు విడుదల



నెల్లూరు అర్బన్,మార్చి6,ప్రబాతవార్త తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడి రాయితీని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావం వల్ల,రబీలో చామింగ్ తుఫాను వల్ల పంటలు నష్టపోయిన రైతులకు జిల్లా కలెక్టర్ 2.65కోట్ల రూపాయల మెగా చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాభావం వల్ల,తుఫాను కారణంగా 4వేల మంది రైతులు నష్టపోయారన్నారు.జిల్లాలో నష్టపోయిన ఉద్యానవన పంటల రైతులు 3,822మందికి 2.32కోట్ల రూపాయలు,దెబ్బతిన్న వ్యవసాయ పంటల 425మందికి 33లక్షల రూపాయల పెట్టుబడి సాయం అందించడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి పి.సత్యవాణి,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి డి.సుబ్బారెడ్డి,జిల్లా వ్యవసాయసలహా మండలి సభ్యులు నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేపు జరగబోయే ఎన్నికల్లో వైసీపీ విజయం తథ్యం

**ముత్తుకూరు,మార్చి6,ప్రభాతవార్త** జరగబోయే ఎన్నికల్లో వైసీపీ విజయం తథ్యమని పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య అన్నారు.బుధవారం పంటపాలెం పంచాయతీలో జగనన్న అభివృద్ధి గురించి ఇంటింటి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రరాష్ట్ర ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్నారని,ఎన్ని పార్టీలే ఏకమైనా సరే వైసీపీని ఏమి చేయలేవని అన్నారు.అభివృద్ధి సంక్షేమం అంటే జగన్మోహన్‌రెడ్డికే సాధ్యం అన్నారు. అభివృద్ధి పథంలో నడిపించి ఒక కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి కుటుంబంలో ఎవరో ఒకరు ఇళ్లస్థలాలు కానీ,పెన్షన్ కానీ,చేయూ త,విద్యాదీవెన గానీ పొంది ఉన్నారని ఆ యన గంటాపథంగా.దివంగత ముఖ్య మంత్రి రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమాన్ని తనయుడైన జగన్మోహన్‌రెడ్డి ఆయన ఆశయ సాధనలు నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నారాన్నరు.ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ వ్యవస్థ తీసుకునిఆయా గ్రామాల్లో సమస్యలు ఆయా గ్రామాల సచివాలయాల ద్వారా పరిశీలించేందుకు ఒక కొత్త వ్యవస్థను రూపొందించారన్నారు.వాలంటీర్ల వ్యవస్థ తీసుకుని రావడం ద్వారా సంక్షేమ పథకాలు నేరుగా సంక్షేమ దారులకు అందజేయడం జరుగుతుందన్నారు.ఏ



రాష్ట్రంలో లేని విధంగా 1వ తేదీ తెల్లవారుజాము నుండే ఇంటింటికీ పెన్షన్ కార్యక్రమం రూపొందించి ఆ నగదును వారి చేతల్లో పెట్టడంతో వారి ఆనందాలకు హద్దులేద న్నారు.ప్రతిఒక్కరూ అభివృద్ధిని చూసి మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని ఆయన తెలిపారు.ఉపసర్పంచ్ తిన్నెలపూడి బ్రహ్మానందం,ప్రభాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వరుడ్ని దర్శించుకోండి సకలశుభాలు పొందండి

**బుచ్చి మార్చి 6 ప్రభాతవార్త** శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ప్రతి ఒక్కరు అత్యంత భక్తి శ్రద్దలతో పరమేశ్వరుడ్ని దర్శించుకొని సకల శుభాలు పొందాలని బుచ్చిరెడ్డిపాళెంలోని శివాలయం ప్రధానార్చకులు ఫణిగురుకుల, సురేష్‌స్వామి తెలిపారు.ఈనెల 8 వ తేది శివరాత్రి పర్వదినంఅని పరమేశ్వరుడు శివలింగా ఉద్భవించిన రోజు అని వారు తెలిపారు. భక్తులు ఉపవాసాలు ఉండి లిగోద్భవకాలంలో పరమేశ్వరుడికి చేసే లింగోద్భవ కాల పూజలు చూసి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని అన్నారు.మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామి వారికి పూజలు,అభిషేకాలు చేస్తే పాపాలు తొలగిపోయి ముక్తి లభిస్తుందని అన్నారు.






# రమేష్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డిలని కలిసిన వీపిఆర్

**నెల్లూరు మార్చి 6, ప్రభాతవార్త-వైద్యం** రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ నగరంలోని చిల్డ్రన్స్ పార్కు సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి, ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకుడు తాళ్ళపాక రమేష్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డిలని బుధవారం వారి వారి నివాసాల్లో కలిశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డిని వారు శాలువాలు కప్పి, పూలబొక్కేలను అందచేసి సత్కరించారు. త్వరలో టీడీపీ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని నా గెలుపుకి మీ సహాయ సహకారాలు అందించాలని వీపిఆర్ వారిని కోరాడు. ఎంపీగా పోటీ చేస్తున్న మీకు బంపర్ మెజార్టీ వస్తుందని, మీ విజయానికి మావంతు సహాయ సహకారాలు మేము అందిస్తామని వారు తెలిపారు.

# నందవరంలో ఘనంగా సరస్వతీ పూజ

మర్రిపాడు, మార్చి6, ప్రభాతవార్త : మండలంలోని నందవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నతపాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.శ్రీనివాసులు ఆధ్వర్యంలో సరస్వతీదేవి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముం దుగా సరస్వతీదేవి అమ్మవారిని పుష్పాలతో అందంగా అలంక రించారు. విద్యార్థులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.న ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి పెంచలయ్య హాజరయ్యారు. వారికి పాఠశాల ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎంతో కష్టపడి చదివి తాను లోక గొప్ప వ్యక్తిగా నిలిచానని పిల్లలు బాగా చదువుకొని తమ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు, పాఠశాలకు గొప్ప పేరు తీసుకురావాలని ఆయన కోరారు. అనంతరం ఉన్నతపాఠశాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మర్రిపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ గోపీనాథ్, డాక్టర్ శాంతి, వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో రక్తదాన శిబిరం

ఆత్మకూరు, మార్చి6, ప్రభాతవార్త : రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆపదలో ఉన్నవారికి ఇది ప్రాణదానమని ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరన్నెంట్ శేషారత్నం పేర్కొన్నారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో అపోలో డయాలసిస్ ఇన్‌చార్జ్ రవిరాజు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానంపై అవగాహన పెంచుకోవాలని, యువత రక్తదానం చేయడంలో చొరవచూపి ముందుండాలన్నారు. ఆరోగ్యవంతమైన వ్యక్తులు మూడు నెలలకోమారు రక్తదానం చేయవచ్చని సూచించారు. మొత్తం 30మంది రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఎంఒ ఉషాసుందరి, అపోలో దయాలసిస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డితో రాజేంద్రప్రసాద్ భేటీ

**నెల్లూరు మార్చి 6, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వైవిబి రాజేంద్ర ప్రసాద్ బుధవారం నగరంలోని కేవిఆర్ పెట్రోలు బంకు సమీపంలో ఉన్న రూరల్ ఎమ్మెల్యే కార్యాల యంలో, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారివురు జిల్లాలో జరుగుతున్న రాజకీయాలపై పలు అంశాలను చర్చించుకున్నట్లు సమాచారం.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి పంపిణీ



పొదలకూరు మార్చి 6 ప్రభాతవార్త పొదలకూరు ఆర్యవైశ్య సంఘం నాయకుడు అమర్తలూరు చెంచయ్య ఆధ్వర్యంలో పరీక్షలకు హాజరౌతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. పట్టణంలోని శ్రీవాసవీ కన్యకాపర మేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారి పాదాల చెంత పూజా సామాగ్రి కార్యక్రమాలు నిర్వహించి పొదలకూరు ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలో 250 మందికి పదోతరగతి విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్, పెన్ను, పెన్సిల్, స్కేలు వంటి కిట్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యనాయకులు పాల్గొన్నారు.

# నేడు ఉలవరపల్లికి సోమిరెడ్డి రాక

**పొదలకూరు మార్చి 6 ప్రభాతవార్త** మండలంలోని ప్రభగిరి పట్టణం పంచాయితీలోని ఉలవరపల్లి గ్రామంలో నిర్వహించే బాబుష్యూరిటి, భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూసభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హాజరౌతారని టిడిపినాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జిలు ,అభిమానులు పాల్గోనాలని మండల టిడిపి అధ్యక్షులు తలచిరు మస్తాన్‌బాబు పేర్కున్నారు.

# ఏకగ్రతతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించండి



రాపూరు మార్చి 6 ప్రభాతవార్త విద్యార్థులు పరీక్షలలో ఏకగ్రాతతో ప్రశ్నలకు సమాధానాలు వ్రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని జమ్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంట్ బులగాకుల మునీంద్రరెడ్డి కోరారు. బుధవారం రాపూరులోని పాఠశాలలో జమ్స్ విద్యాలయంలో సరస్వతీ పూజను నిర్వహిం చారు. పూజానంతరం పదోతరగతి విద్యార్థులకు హాల్‌టికెట్లు, ప్యాడ్లు పంపిణి చేశారు. ప్రతి విద్యార్థి పరీక్షలలో సరైన సమాధానాలు వ్రాసి ఉత్తమఫలితాలు సాధించాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల మహాగర్జనను విజయవంతం చేయండి



**నెల్లూరు టౌన్, మార్చి 5, ప్రభాతవార్త** ఈనెల 9వ తేదీ అమరావతిలో నిర్వహించే వికలాంగుల మహాగర్జనలో విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జీ సూరిపాక వాసుదేవరావు మాదిగ పిలుపునిచ్చారు. వీహెచ్‌పీఎస్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు తాటిపర్తి అంకబాబు ఆధ్వర్యంలో వీహెచ్‌పీఎస్ జిల్లా కార్యకర్తల సమావేశం బుధవారం నెల్లూరు నగరంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జీ సూరిపాక వాసుదేవరావు మాదిగ, తమిళనాడు ఇన్‌ఛార్జీ గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగలు పాల్గొని మాట్లాడుతూ వికలాంగుల హక్కుల సాధన కోసం మహాగర్జనలో పాల్గొన్నారు. గతంలో తమ పోరాట ఫలితమే వికలాంగుల పెన్షన్ రూ.3వేలకు పెరిగిందని అన్నారు. ఈ పెన్షన్ రూ.6వేలకు పెంచాలని, శారీరక వికలాంగులకు వివాహంతో సంబందం లేకుండా అంత్యోదయ రేషన్ కార్డు ద్వారా 35 కేజీల బియ్యం అందించాలని వారు డిమాండ్ చేశారు. వికలాంగుల 21 డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని వారు కోరారు. జిల్లాలోని నలుమూలల నుంచి అధిక సంఖ్యలో మహాగర్జనకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ, వీహెచ్‌పీఎస్ జాతీయ నాయకులు గూడూరు వెంకట రమణయ్య, జాతీయ నాయకులు అరుణ, మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గున్నం సుజాత, ఎంఎస్పీ మహిళా ఇన్‌ఛార్జీ గేరా జానకి తదితరులు పాల్గొన్నారు.

# కావలిలో విజయసాయిరెడ్డికి ఘనస్వాగతం



కావలి, మార్చి 6 ప్రభాతవార్త కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో బుధవారం కావలి ఉత్తరశివార్లలోని రుద్రకోట గ్రామం వద్ద రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. భారీ క్రేన్ సహాయంతో గజమాల వేసి ఘనంగా సత్కరించారు. 600 వాహనాలతో భారీ ర్యాలీని కావలి నుండి నెల్లూరు వరకు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, వైసిపి నేతలు పాల్గొన్నారు.

# ఎస్ఈఐఎల్ ఎనర్జీని సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్ సంజన సింహ



తోటపల్లిగూడూరు, మార్చి 6, ప్రభాతవార్త జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ వి.సంజన సింహ ఐఏఎస్ బుధవారం ప్రముఖ స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారు అయిన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్‌ను సందర్శించారు. ఇక్కడ తక్కువ బొగ్గుతో విద్యుత్ ఉత్పత్తి చేయడంతో పాటు అతి తక్కువ కార్బన్‌ను విడుదల చేసే సూపర్ క్రిటికల్ టెక్నాలజీ గురించి ఆమె తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(ఏపీపీసీబీ) ఈ ప్లాంటును ఒక మోడల్ పవర్ ప్లాంట్‌గా ఎంపిక చేసి అసిస్టెంట్ కలెక్టర్ పర్యటనకు ఏర్పాటు చేశారు. ఏపీపీసీబీ అధికారులు శశికళ, శర్మ వారితో ఉన్నారు. ప్లాంటుకు విచ్చేసిన అసిస్టెంట్ కలెక్టర్‌కు కంపెనీ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కంపెనీ ఆపరేషన్స్ హెడ్ ప్రవీణ్ కుమార్ సుంకర, రిలయబిలిటి హెడ్ జేవీఎల్‌హెచ్ నాగేశ్వరరావు వారికి ప్లాంటు నిర్వహణ కోసం అవలంభిస్తున్న ప్రపంచ స్థాయి పర్యావరణ అనుకూల విధానాలు, భద్రత ప్రమాణాల గురించి కూలంకుషంగా వివరించారు. విద్యుత్ ఉత్పత్తి, పీక్‌లోడ్ గురించి తెలిపారు. పర్యావరణానికి తక్కువ హానీ కలిగించే సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగాలు తెలుసుకున్న సంజన సింహ ఐఏఎస్ అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తున్న కంపెనీ యాజమాన్యాన్ని వారు అభినందించారు.

# బుర్రా మధుసూదన్‌యాదవ్‌కు బ్రహ్మారథం పట్టిన ఉలవపాడు మండల ప్రజలు



**ఉలవపాడు, మార్చి 6, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటి సారిగా మండల కేంద్రమైన ఉలవపాడు గ్రామానికి విచ్చేసిన బుర్రా మధుసూదన్‌యాదవ్‌కు ఉలవపాడు మండల ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ర్యాలీగా బయలుదేరి సచివాలయం-3 ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం మరియు పరిచయ కార్యక్రమానికి ఆయన హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో బుర్రా మధుసూదన్‌యాదవ్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు తోడుగా అందుబాటులో ఉంటానని ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేసి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికి తెలిసేలా చేయాలని 2024లో జగన్‌మోహన్‌రెడ్డిని మరలా సీఎం చేయాలని అన్నారు. కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి బాటలో తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఎంతో ఉందని కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. నవరత్నాలు కావాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. నవరత్నాలు తూచా తప్పకుండా భారతదేశంలో ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. కాబట్టి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అఖండ మెజార్టీతో నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డిని, నన్ను గెలిపించి కందుకూరు నియోజకవర్గంలో వైసీపీ జెండాని ఎగురవేయాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం మండలంలోని ప్రజలను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మానికల నాగలక్ష్మీ, చాగల్లు సర్పంచ్ లతా చంద్రశేఖర్, బీసీ మండల కన్వీనర్ యనమల్ల మాధవి, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు రామాల సింగారెడ్డి, ఉలవపాడు మండల అధ్యక్షులు సున్నం పోతురాజు, మాజీ జడ్పీటీసీ కోటు కోటిలింగం, జేసీఎస్ కన్వీనర్ వెలిచర్ల ధనకోటి, జిల్లా అధ్యక్షులు మాలకొండయ్య, తోట రమేష్, కోటి కోటయ్య, వెలిచర్ల చంద్రశేఖర్, అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, మండల కోఆప్షన్ మెంబరు ఖాదర్ భాషా, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదూరుపల్లిలో ఇళ్ల పట్టాలు పంపిణి



**చేజర్ల మార్చి 6 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని ఆదూరుపల్లి గ్రామంలో బుధవారం పేదలకు ఇండ్ల పట్టాలు పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా జడ్‌పిటిసి సభ్యులు పీర్ల పార్థసారది ఆధ్వర్యంలో ఆయన చేతుల మీదుగా ఇండ్ల పట్టాలు పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్ర మాలు అమలు చేస్తున్నారని అన్నారు. అలాగే ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆశీస్సులతో ఇళ్ల స్థలం లేని ప్రతి ఒక్కరికి ఇండ్ల పట్టాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. లబ్దిదారులు చాలా సంతోషంగా వారి కల నెరవేరిందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# కనుపూరు పల్లిలో బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ



**కలువాయి మార్చి 6 ప్రభాతవార్త** మండలంలోని కనుపూరుపల్లి పంచాయితీలో వెరుబొట్లు పల్లి, కనుపూరు పల్లి గ్రామాలలో బుధవారం వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి కురుగొండ్ల రామకృష్ణా ఆధ్వర్యంలో బాబుష్యూరిటి, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం ప్రకటించిన ఆరు గ్యారెంటీల కు చెందిన కరపత్రాలను ప్రజలకు అందజేసి వాటిని వివరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కురుగుండ్ల మాట్లాడుతు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క చాన్స్ అంటు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచి వేశారని అన్నారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజల్, మూడు రెట్లు పెంచి ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనను ప్రజలు మరోసారి గుర్తు చేసుకొని ఇబ్బందులు పాలు కాకుండా రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబునాయుడ్ని ముఖ్యమంత్రి చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ మండలాద్యక్షులు గోనుగుంట వెంకటేశ్వర్లునాయుడు, క్లస్టర్ ,1,2 ఇన్‌చార్జిలు కిషోర్‌రెడ్డి, జగదల్‌నాయుడు, నాయకులు పీర్ల సోమయ్యయాదవ్, టి .సుధాకర్‌రెడ్డి, గిరినాయుడు, సుదర్శన్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఘనంగా సరస్వతీదేవి పూజ



వింజమూరు, మార్చి6, ప్రభాతవార్త : వింజమూరు మండలంలో పలు ఉన్నతపాఠశాలల్లో బుధవారం పంచమీతిథిని పురస్కరించుకొని చదువుల తల్లి సరస్వతీదేవికి ఘనంగా పూజలు నిర్వహించారు. వింజమూరులోని బాలుర ఉన్నతపాఠశాల, రవి ఉన్నతపాఠశాల, సరస్వతీ ఉన్నతపాఠశాల, కాటేపల్లి ఉన్నతపాఠశాలల్లో సరస్వతీదేవికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పూజలు నిర్వహించారు. సరస్వతీదేవి పూజను పురస్కరించుకొని విద్యార్థినీ, విద్యార్థులు తలంటుస్థానాలు చేసి చక్కగా ముస్తాబై పాఠశాలకు చేరుకున్నారు. ఆయా పాఠశాలల్లోని సరస్వతీదేవి విగ్రహాలు, చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. కాయాకర్పూరం చెల్లించి విద్యార్థుల హాల్‌టిక్కెట్లను అమ్మవారి పాదాల చెంత ఉంచి అమ్మవారికి నమస్కరించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల పేరెంట్స్ కమిటీ చైర్మెన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ, అభివృద్ధి ప్రధాత జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించండి



కలువాయి మార్చి 6 ప్రభాతవార్త రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ నడిపిస్తున్న అభివృద్ధి ప్రధాత జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర ప్రజలు మరోసారి ఆదరించి ,ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేసుకోవాలని తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తి కోరారు. బుధవారం మండలంలో అభివృద్ధి కార్యక్రమాలలో నేర్మించిన భవనాల ప్రారంబోత్సవానికి ముఖ్య అతిధులుగా ఎంపి గురుమూర్తి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలువాయిలోని సచివాలయం 1, సచివాలయం 2, తెలుగురాయిపురంలోని సచివాలయం, హెల్త్‌సెంటర్, ఆర్‌బికె కేంద్రం అదే విధంగా చినగోపవరం గ్రామంలోని సచివాలయం కార్యాలయాల ప్రారంబోత్సవాన్ని అతిధుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపి గురుమూర్తి మాట్లాడుతు రాష్ట్రంలో ప్రజానికం వారి సొంతకాళ్ళ మీద నిలబడాలనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కర్ని ఆర్దికంగా బలోపేతం చేసేందుకే సంక్షేమపథకాల ద్వారా నగదును వారికి అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. గాంధీజి కలలుకన్న గ్రామ స్వరాజ్యాన్ని ప్రజల ఇంటిముందుకు తీసుకొని వచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. కుల ,మత పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరు డిబిటి ద్వారా నేరుగా వారి ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. గత ఎన్నికలలో వెంకటగిరి నియోజకవర్గంలోని కలువాయి మండలం నుండే అత్యధిక మెజార్టీ ఇవ్వడం జరిగిందని, రాబోయే ఎన్నికలలో మరలా వైసిపిని ఆదరించాలని ఆయన కోరారు. ప్రతి పల్లెను అభివృద్ధి బాటలో ముందుకు తీసుకొని వెళుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి అన్నారు. గతప్రభుత్వంలో ఆరువందల పేజిలతో మ్యానిపెస్ట్‌ని చంద్రబాబునాయుడు మాయం చేశాడని నాలుగు పేజిలు మ్యానిఫెస్టలతో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామిలు నెరవేర్చారని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్ధిగా తనను, ఎంపి అభ్యర్ధిగా గురుమూర్తిని గెలిపించాలని ఆయన కోరారు. జరిగిన 5సంవత్సరాలలో కలువాయి మండలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా 40 కోట్లా 54 లక్షల రూపాయాలు ప్రజలకు అందించగా పరోక్షంగా 21 కోట్ల రూపాయాలతో లబ్ది చేకూరుడం జరిగిందని కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో కలువాయి మండలాన్ని ముందుకు తీసుకొని వెళుతున్న జగన్‌మోహన్‌రెడ్డిని, అభ్యర్ధులను గెలిపించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి పార్టీ అద్యక్షులు మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి, వైస్ ఎంపిపి పంగా పెంచల నరసారెడ్డి, కలువాయి సర్పంచ్ డి.పెంచలమ్మ, సచివాలయాల మండల కన్వీనర్ మాదాసు యజ్ఞ పవన్, కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, సంబందిత అధికారులు గ్రామ వాలింటరీలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# వరి పంటలో సస్యరక్షణ పద్దతులు పాటించండి



వరికుంటపాడు, మార్చి 6, ప్రభాతవార్త : సాగులో ఉన్న వరి పంటలో సస్య రక్షణ పద్దతులను పాటించాలనీ మండల వ్యవసాయాధికారి రవికుమార్ సూచిం చారు. బుధవారం మండలంలోని తూర్పు బోయ మదుగుల గ్రామంలో సాగులో ఉన్న వరి పంటను సందర్శించి రైతులకు పలు సలహాలు ,సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఎవో రవికుమార్ మాట్లాడుతూ సస్యరక్షణ పద్దతుల్లో భాగంగా కాండం తొలిచే పురుగు నివారణకు ఎకరాకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి ను 8 కిలోలు లేదా క్లోరంట్రానిలిప్రోల్ గుళికలు 4 కిలోలు వినియోగించాలన్నారు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో వచ్చిన మిచౌంగ్ తుఫాన్ వలన పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారంలో భాగంగా మండలంలోని 93 మంది రైతులకు 7.7 లక్షల రూపాయల సబ్సిడిని ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమములో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు యం.పవన్ కుమార్, మిట్టా ఆదిత్య, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత




వరికుంటపాడు, మార్చి 6, ప్రభాతవార్త : తాను చదువుకున్న పాఠశాలలోని విద్యుర్థులకు తన వంతు సాయంగా సరస్వతి పూజ సందర్భంగా 10 వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పూర్వ విద్యార్థి రాపల్లి వంశీకృష్ణ అందజేశారు. బుధవారం మండలంలోని పెద్దిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు చలపతి ఆధ్వర్యంలో సరస్వతి పూజ కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగంగా సాఠశాల పూర్వ విద్యార్థి ,వాలంటీర్ రాపల్లి వంశీకృష్ణ తన స్వంత నిధులతో 21 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. తాను గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రిని అందజేస్తున్నారు. విద్యార్థులకు తన వంతు సాయం అందిస్తున్న రాపల్లి వంశీకృష్ణ ను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు అభినందిస్తున్నారు. అతనిని ఆదర్శంగా తీసుకొని పూర్వ విద్యార్థులు పాఠశాలపై మమకారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమములో విద్యా కమీటి చైర్మన్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకర్లను కలిసిన పొట్టే



వింజమూరు, మార్చి6, ప్రభాతవార్త : ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను బుధవారం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పొట్టే వెంకటేశ్వర్లు పార్టీ కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా సురేష్‌ను శాలువాలతో సన్మానించి , పర్యావరణ మొక్కను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థి గెలు పు కోసం ఎన్నికల్లో చేయాల్సిన కార్యాచరణ గురించి చర్చించారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామ పంచాయతీలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజలకు పెద్ద ఎత్తున అనేక సేవా కార్యక్రమాలను అందించారన్నారు. ప్రజల్లో కూడా సురేష్‌పై ఆదరాభిమానాలున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండాను ఎగురవేయడం ఖాయమన్నారు.

# కాకర్లను కలిసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి



వింజమూరు, మార్చి6, ప్రభాతవార్త : ఉదయగిరి తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్‌ను బుధవారం వింజమూరులోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొబ్బూరి వెంగళరావ్, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి కొండలరావ్‌లు కలిసి నందమూరి తారకరామారావ్ ప్రతిమను అందజేశారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో కాకర్ల సురేష్ గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామని తెలుగుదేశంపార్టీ జెండాను ఉదయగిరి కోటపై రెపరెపలా డిస్తామన్నారు. కాకర్ల గెలుపు ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి మలుపుగా ఉంటుందన్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా ఎంతోమందికి ఉపాది కల్పించే క్రమంలో బ్యూటీషియన్, టైలరింగ్, కారుడ్రైవింగ్ , అన్నకాంటీన్‌లను ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలను ఈప్రాంతంలో చేపట్టారన్నారు. కాకర్ల గెలుపు సునాయాశంగా ఉంటుందన్నారు.

# వైశ్యులకు తాము అండగా ఉంటాం...గ్రంధి బాటలో పయనిస్తాం



**కావలి, మార్చి 6 ప్రభాతవార్త** కావలి ప్రాంతంలో వైశ్యులకు నిత్యం అండగా వుంటూ గ్రంధి యానాదిశెట్టి లేని లోటు తీరుస్తామని గ్రంధి కుమార్తె, కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య తెలిపారు. కావలి పట్టణ 4వ వార్డులో నివసిస్తున్న ఆర్యవైశ్యుల నివాసాలకు బుధవారం అలేఖ్య, ఆమె భర్త శ్రీకాంత్ దంపతులు వెళ్లారు. కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ ఎయంసి చైర్మన్‌గా పనిచేసిన దివంగత నేత గ్రంధి యానాదిశెట్టి దాదాపు 40 సంవత్సరాల పాటు ప్రజాసేవలో కొనసాగారని అలేఖ్య తెలిపారు. సేవా మార్గంలోనే ఆయన పయనిస్తూ తుదిశ్వాస విడిచారన్నారు. కావలి ఆర్యవైశ్యులందరికి అండగా వుంటామన్నారు. రానున్న ఎన్నికలలో టిడిపి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కావ్య కృష్ణారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. అలేఖ్య దంపతులు వెంట మాజీ కౌన్సిలర్ తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. గ్రంధి కుమార్తె అలేఖ్య ఆర్యవైశ్యుల ఇళ్ళలోకి అడుగుపెట్టడంతో ఆమెను ఆప్యాయంగా పలకరిస్తూ స్వాగతం పలకడం చర్చనీయాంశమైంది.

## తీర ప్రాంతంలో పర్యటించిన కావ్య కృష్ణారెడ్డి



**బిట్రగుంట, మార్చి 6 ప్రభాతవార్త :** బోగోలు మండల తీర ప్రాంత గ్రామాలలో బుధవారం కావలి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి పర్యటించారు. పలు మత్స్యకార గ్రామాలలో గ్రామ కాపులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాతబంగారుపాళెంలో మత్స్యకారి కొండూరు రమణయ్య ఉత్తరక్రియలలో పాల్గొని వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి సభ్యులు సోమయ్యగారి రమణ, వాయిల శ్రీను, గూడూరు వెంకటేశ్వర్లు, రామారావు, గూడూరు రాజా, బుజ్జయ్య, శ్రీను, గ్రామ కాపులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోసూరి కుటుంబానికి పసుపులేటి ఆర్థిక సహాయం

**బిట్రగుంట, మార్చి 6 ప్రభాతవార్త :** బోగోలు మండలం ఏనుగులబావి గ్రామంలోని కోసూరి వెంకట్రావు బుధవారం గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న పసుపులేటి సుధాకర్‌రావు ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి పసుపులేటి వెంకటేశ్వరరావు వెంకట్రావు మృతదేహానికి నివాళులర్పించి అంత్యక్రియల నిమిత్తం పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## భారతదేశంలోనే ఆదర్శవంతంగా కావలి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతా




**కావలి రూరల్, మార్చి 6 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికలలో కావలి నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొంది భారతదేశంలోనే కావలి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పసుపులేటి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ తెలిపారు. కావలి పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పసుపులేటి సుధాకర్ మాట్లాడారు. ఇటీవల తాను పోటీ నుండి తప్పుకున్నానని దుష్ప్రచారం చేశారన్నారు. కొన్ని ముఖ్యమైన కారణాల వల్ల కావలి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో రాలేకపోయానన్నారు. తప్పకుండా రానున్న ఎన్నికలలో కావలి నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలిచి నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేస్తానన్నారు. ఎందుకు గెలుస్తా అని అంటున్నానంటే నేను బిజెపి పార్టీలో వున్నప్పుడు తెలుగుదేశం పార్టీ పిలిచి ఎమ్మెల్యే టికెట్ ఇస్తానని చెప్పిందన్నారు. ఆ తర్వాత నువ్వు బిసి తక్కువ జాతివాడినని నువ్వు పనికి రావని టికెట్ ఇవ్వకుండా విరమించుకుందన్నారు. నాకు కులమతాలతో పనిలేదని పేద వాడికి చేతనైన సాయం చేయాలన్న తత్వం నాదన్నారు. ఎందుకు ఇంత ఖచ్చితంగా గెలుస్తానని చెబుతున్నానంటే నేను రాజకీయాల్లోకి వచ్చిన 10 సంవత్సరాలలో ఎన్నో సేవా కార్యక్రమాలను నా సొంత నిధులతో చేయడం జరిగిందన్నారు. కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు ఒకరు ఈ పది సంవత్సరాలలో దోచుకోవడం, దాచుకోవడం అంతా అవినీతిమయం చేశారన్నారు. ఇంకొక ఆయన పదవిలోకి రాకముందే అవినీతి చేసి వచ్చాడన్నారు. వీరు ఇద్దరు కంటే నేను నియోజకవర్గంలో ఎన్నో మంచి పనులు చేయడం జరిగిందన్నారు. సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని కావున తప్పకుండా ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తారని తెలిపారు. ఈ నియోజకవర్గ ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానని భయపడి పారిపోయే సమస్య వుండదన్నారు. నా యొక్క మ్యానిఫెస్టోను కూడా త్వరలో విడుదల చేయడం జరిగిందన్నారు. భారతదేశంలోనే ఏ ఇండిపెండెంట్ అభ్యర్థి ఆవిష్కరించనటువంటి మ్యానిఫెస్టోను విడుదల చేస్తానన్నారు. భారీ స్థాయిలో ప్రచారం కూడా ప్రారంభిస్తానని తెలిపారు. అందరి సహకారంతో ఇండిపెండెంట్‌గా గెలిచి కావలి నియోజకవర్గాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలుపుతానని తెలిపారు. ఈ సమావేశంలో పసుపులేటి టీం సభ్యులు పాల్గొన్నారు.

## పోతుగంటి అలేఖ్యను సత్కరించిన అశ్విని



**కావలి రూరల్, మార్చి 6 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శిగా నూతనంగా నియమితులైన కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్యను ఆమె నివాసంలో బుధవారం కావలి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షురాలు, మహాశక్తి మహిళ కుల్లూరు అశ్వని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పోతుగంటి అలేఖ్య రానున్న రోజులలో మరెన్నో ఉన్నత పదవులు సాధించాలని తెలిపారు. ఆమెకు అన్ని వేళలా అండగా వుంటానని తెలిపారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం



**కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త :** కోవూరు మండలం నెల్లూరు గ్రాండ్ సమీపంలో జాతీయ రహదారిపై బుధ వారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్పేర్ పార్ట్స్ లోడుతో కావలి నుంచి చైన్నై వెళ్తున్న లారీ ముందు వెళ్తున్న లారీని ఢీకొని బ్రేడ్ డౌన్ కావ డంతో అదే మార్గంలో కొరియర్ కార్గో వస్తున్న లారీని ఢీకొంది. ఈ ప్రమా దంలో తంబి అనే డ్రైవర్‌కు గాయాలు కావడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు చికిత్స నిమిత్తం ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. ఈ లారీల ప్రమాదం కారణంగా జాతీయ రహదారిలో కొంతసేపు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంగనాథ్ గౌడ్ తెలిపారు.

## జగన్‌కి కృతజ్ఞతలు తెలిపిన హంస జిల్లా అధ్యక్షుడు చేజర్ల



**నెల్లూరు మార్చి 6, ప్రభాతవార్త-వైద్యం :** వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్‌ని మొట్టమొదటసారిగా గుర్తింపు సంఘంగా అనుమతించి జీవో ఎంఎస్ నంబర్ 24ని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి హంస జిల్లా అధ్యక్షుడు చేజర్ల సుధాకర్‌రావు కృతజ్ఞతలు తెలిపాడు. బుధవారం నగరంలోని హరనాథపురంలో సుధాకర్‌రావు విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంఘం గుర్తింపు కోసం పాటుపడిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేశాడు. ఈ సంఘంలో త్వరలోనే ఈ జిల్లాలో అన్ని తాలుకాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటుచేయడం జరుగుతుందన్నాడు. ఉద్యోగుల డిమాండ్ల సాధనలో ముందుండి నడిపించే నాయకులను, నిజాయితీగా వ్యవహరించే అధికారులు, ఉద్యోగులను మాత్రమే ఈ అసోసియేషన్‌లోకి ఆహ్వానించడం జరుగుతుందని బదిలీల కోసం, ఇతర అవసరాలకోసం వచ్చేవారిని దూరంగా పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపాడు. ఈ సమావేశంలో ఆ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నేడు చెరుకుముడి మంత్రి కాకాణి రాక

**మనుబోలు, మార్చి 6, ప్రభాతవార్త :** మండలంలోని చెరుకుముడి పంచాయతీ ముద్దుమూడి గ్రామానికి గురువారం ఉదయం రాష్ట్ర వ్యవసాయ మంత్రి వర్యులు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి విచ్చేస్తున్నారు. చెరుకుముడి గ్రామంలో కొత్తగా 33కేవీ సబ్ స్టేషన్‌ను యుద్ధప్రాతిపదికన నిర్మించారు. ఈ సబ్ స్టేషన్‌ను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కృషితో మంజూరు చేసి ఆయన చేతుల మీదుగానే ప్రారంభోత్సవానికి చకచక ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎన్నికల కోడ్ దగ్గర పడటంతో ఈ ప్రాంతంలో లోఓల్టేజి సమస్య కరెంటు అంతరాయం నివారించేందుకు కాకాణి గోవర్ధన్‌రెడ్డి కృషి ఫలించింది. దీంతో ఈ ప్రాంత గ్రామాల రైతులు, ప్రాంత ప్రజలు సబ్‌స్టేషన్ మంజూరు చేసినందుకు ప్రజలు, రైతులు మంత్రికి ధన్యవాదాలు చెప్తున్నారు

## వీపిఆర్‌కి మద్ధతు తెలిపిన పికేపాడు గ్రామస్థులు



**నెల్లూరు మార్చి 6, ప్రభాతవార్త-వైద్యం :** ఆత్మకూరు నియోజకవర్గం పడమటికంభంపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, బుధవారం నగరంలోని మినిబైపాస్ రోడ్డులో ఉన్న రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో ఆయనను కలిసి శాలువా కప్పి, పూలమాలలువేసి సన్మానించారు. వేమిరెడ్డికి మద్ధతుగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మేమంతా వేమిరెడ్డి నడుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ లక్ష్మిరెడ్డి, సర్పంచి కత్తి లావణ్య, పెంచలయ్య, నరసారెడ్డి, సాంబయ్యనాయుడు, వెంకటరమణారెడ్డి, దాసరి విజయ్, గ్రామస్థులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట ..



**వరికుంటపాడు, మార్చి 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారనీ వేంపాడు గ్రామ సర్పంచ్ తాతపూడి విజయమ్మ, ఎంపిపి గవదకట్ల వెంకటలక్ష్మమ్మ లు అన్నారు. బుధవారం మండలంలోని వేంపాడు గ్రామంలో ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని ఎంపిడిఓ తోట వెంకటకృష్ణ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వివిధ ఆరోగ్య సమస్యల పై 369 ప్రజలు వైద్యులను సంప్రదించారు. అలాగే స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సైతం వైద్యులు పరిశీలించి, వారికి అవసరమైన విటమిన్ ట్యాబ్లెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాతపూడి విజయమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పేద వారందరికి ప్రవేటు వైద్యశాలలకు ధీటుగా వైద్య సేవలందించాలనే ధ్యేయంతో ప్రతి వైద్యశాలలో ఇద్దరు డాక్టర్‌లను నియమించడమే కాకుండా, ప్రతి గ్రామంలో విలేజ్ క్లీనిక్‌లను ఏర్పాటు చేసి సామాన్యుల చెంతకు వైద్య సేవలను అందిస్తున్నారనీ కొనియాడారు. వైద్య సేవలు పొందిన ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమములో వైద్యాధికారులు షేక్ అయోషా, యం. వెంకటతరుణ్, పి. రామనాథ్‌రెడ్డి, ఎన్ కోటేశ్వరరావు, స్థానిక వైకాపా నేతలు తాతపూడి అబ్బు లేమ్, గవదకట్ల మల్లికార్జున, సిహెచ్‌వో రాజశేఖర్‌రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, పిహెచ్ఎన్ సుశీలమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ ఇరుపోతు వెంకటయ్య, హెల్త్ అసిస్టెంట్ యనమల శ్రీనివాసులు, ఎంల్‌హెచ్‌పి నవీన్, ఎల్ టి లింగరాజు, ఎఎన్‌యం కవిత, ఎన్‌యం లు, ఎంల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలు గల ఆహారంపై ప్రత్యేక అవగాహన



**కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త :** పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఏ విధంగా తయారు చేయాలనేది ప్రాథమిక దశ నుంచే విద్యార్థులకు మరింత అవగాహన పెంచేందుకే ఈ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం ఒకేషనల్ కోర్సుల్లో భాగంగా విద్యార్థినులకు ఆహారంపై అవగాహన కల్పించేందుకు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకేషనల్ కోర్సుల్లో భాగంగా ట్రైనర్స్ నరేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతనపు బలవర్ధకమైన ఏ విధంగా తయారు చేసుకోవాలో విద్యార్థినులకు అవగాహన కల్పించడమే కాకుండా వారే వాటిని సొంతంగా తయారు చేసేలా వారిలో అవగాహన పెంచారన్నారు. ఇటువంటి పోటీలు పాఠశాలలో ఏర్పాటు చేయడం వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చేందుకు అవకాశం ఉంటుందని పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు కార్యదర్శి డాక్టర్ పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారు.

## ఉత్సాహంగా మహిళలకు ఆటల పోటీలు



**కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త :** కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ ప్రాంగణంలో ఈ నెల 8వ తేది అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం వీవోఏలు, సీఆర్‌పీలు తదితరులకు ఆటల పోటీలను ఏపీఎం వెంకటస్వామి పర్యవేక్షణలో చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు ఉత్సాహంగా పరుగు పందెం , మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ తదితర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు ఈ నెల 8వ తేది మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బహుమతులను పంపిణీ చేయడం జరుగుతుందని ఏపీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, కోశాధికారి ధనమ్మ, తదితరులు ఉన్నారు.

## ఠాగూర్ భక్తిశ్రద్ధలతో ఘనంగా సరస్వతీ పూజ




**అనుమసముద్రంపేట, మార్చి 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో బుధవారం భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పి. హెచ్. వెంకటరమణారెడ్డి డైరెక్టర్ దొరస్వామిరెడ్డిల ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు సరస్వతీ దేవిని పూజించి ఆశీర్వాదం తీసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని సరస్వతీదేవిని పూజించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. విద్యార్థులు బాగా చదివి పరిక్షలు బాగా వ్రాసి నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని అత్యధిక మార్కులు సాధించాలని ఆశీర్వదించారు. . ఈకార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కావ్య కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

## టిడిపిలో చేరిన కాపు మహిళా నేత పద్మావతి శ్రీదేవి



**కావలి, మార్చి 6 ప్రభాతవార్త :** ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో వుండే నాయకుడు, కావలిని అభివృద్ధి చేయగల సమర్థుడైన కావ్య కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్న తపనతో బిజెపి పార్టీని విడనాడి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు కాపు మహిళా నేత, మాజీ బిజెపి మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి శ్రీదేవి తెలిపారు. బుధవారం 20 కుటుంబాల వారితో కావ్య సమక్షంలో టిడిపిలో చేరారు. వారందరికి టిడిపి కావలి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పద్మావతి శ్రీదేవి ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ సాయి సుస్మిత, డాక్టర్ వైష్ణవి, భారతి, దిలీప్, విజయ్‌కుమార్, మొగిలిశెట్టి పద్మ, పురిణి మాధవి, సుబ్బరత్తమ్మ, లక్ష్మి, కె. మాధవి, ఆర్. లక్ష్మి, యం. లక్ష్మి, నిషాంత్, వెంగయ్యచౌదరి, విజయలక్ష్మి తదితర 20 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కేవలం కావ్య కృష్ణారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలన్న ఉద్దేశంతో టిడిపిలో చేరడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎంపిగా, కావ్య కృష్ణారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. అనంతరం కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ప్రముఖ డాక్టర్ల కుటుంబాలు తనపై అభిమానంతో టిడిపిలో చేరడం ఎంతో ఆనందంగా వుందన్నారు. రానున్న ఎన్నికలలో నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించాలన్నారు. అందరి సహకారంతో కావలిని అభివృద్ధి పథం వైపు పరుగులు తీయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, 18వ వార్డు ఇన్‌చార్జ్ శానం హరి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన నగర కార్యాలయం ప్రారంభం



**నెల్లూరు, మార్చి 6 ప్రభాతవార్త-విద్య :** జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని స్థానిక బాలాజీనగర్‌లో ఆపార్టీ నగర కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌చెనా న్నరెడ్డి పాల్గొని రిబ్బన్‌కట్‌చేసి కార్యాలయాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జనసైనికులకు అందుబాటులో ఉండేలా ఈ కారా ్యలయాన్ని ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. గత ఐదేళ్ల వైకాపా పరిపాలనో అభివృద్ధి కుంటుపడిందని, రానున్న ఎన్నికల్లో జనసేన-తెలుగుదేశం అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించేందుకు పాటుపడతామన్నారు. నగర అధ్యక్షులు సుజయ్‌బాబు మాట్లాడుతు గత ఐదు సంవత్సరాలుగా జిల్లాలోపార్టీ బలోపేతానికి కృషిచేస్తున్నామన్నారు. పొత్తు ధర్మంలో తమకు సీటు కేటాయింకపోయినా ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకోసం, ప్రజా సమస్యల సాధక కోసం అందుబాటులో ఉండేందుకు ఈ కార్యాలయాన్ని ప్రారంభించటం జరిగిందన్నారు. నగరంలోని ప్రజలు వారి వారి కష్టాలను తమ దృష్టికి తీసుకురావచ్చన్నారు. తమ అధినేత పవన్‌కళ్యాణ్ నిర్ణయాన్ని పాటిస్తూ ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకు పాటుపడతామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వారి ఓట్టు హక్కుద్వారా జగన్‌మోహన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యాలయ ప్రారంబోత్సవాన్ని విజయవంతం చేసిన అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆలియా, నాయకులు అజయ్‌బాబు, కంతర్, సురేష్, సాయి మోహన్, శ్రీకాంత్, వినయ్, లాలు, సాయి, మని, శ్రీమంతులు కిషోర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలి

**కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ విద్యాహక్కు చట్ట ప్రకారం మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అభ్యసించేందుకు సంబంధిత విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో రహీమ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం మండల ప్రాథమిక విద్యావనరుల కేంద్రంలో మాట్లాడుతూ 2019 ఏపీ విద్యాహక్కు చట్టం ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాల పిల్లలు ఉచిత విద్యకు అర్హులన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో 1వ తరగతి ప్రవేశం పొందకోరే విద్యార్థులు 2017 ఏప్రిల్ 2 నుంచి 2018 నుంచి మే 31 మధ్య జన్మించి ఉండ్దలన్నారు. ఎస్సీ ఎస్టీలకు 10 శాతం, బీసీలకు 6 శాతం, విభిన్న ప్రతిభావంతులు, హెచ్ఐవీ బాధిత పిల్లలకు 5 శాతం రిజర్వేషన్ ఉంటుందన్నారు. మండలంలోని అన్ని పాఠశాలలకు సంబంధించిన సమాచారాన్ని ఏపీ గవర్నమెంట్ వెబ్‌సైట్‌లో పొందుపరచడం జరిగిందని, ఆసక్తి గల తల్లిదండ్రులు విద్యార్థి యొక్క ఆధార్, కుల, ఆదాయ , రేషన్ కార్డులతో పాటు విద్యార్థి పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో గ్రామ సచివాలయంలో, విద్యావనరుల కేంద్రంలో , నెట్ సెంటర్‌లో మార్చి 25లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు టోల్‌ఫ్రీ నెంబర్ 14417కు సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## సరస్వతి నమస్తుభ్యం దీవించు తల్లి

**వరికుంటపాడు, మార్చి 6, ప్రభాతవార్త :** సరస్వతి నమస్తుభ్యం...దీవించు తల్లి అంటూ మండలంలోని తిమ్మారెడ్డిపల్లి ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక సరస్వతి పూజ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు పి. మాలకొండయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో వేద మంత్రోచ్చరణల మధ్య సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యాలు సమర్పించి తమకు పరీక్షలలో అండగా ఉండు అమ్మా అంటూ విద్యార్థిని, విద్యార్థులు ఆ సరస్వతి మాతను వేడుకున్నారు. పదవ తరగతి పరీక్షలో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు సరస్వతి దేవి కృపా కటాక్షలు చూపాలనీ పూజలు చేశారు. అనంతరం విద్యార్థులు తమ తమ ప్రతిభను చాటుతూ డ్యాన్సులతో హోరెత్తించారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు , విద్యార్థిని, విద్యార్థులుతల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డికి ఘన స్వాగతం పలికిన బుర్రా మధుసూదన్‌యాదవ్



**ఉలవపాడు, మార్చి 6, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా నెల్లూరు పట్టణంలో వైఎస్సార్‌సీపీ నూతన కార్యాలయం ప్రారంభానికి వెళ్తున్న విజయసాయిరెడ్డికి ఉలవపాడు మండలం కరేడు ర్యాంపు వద్ద వైఎస్సార్‌సీపీ కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్త కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ బుధవారం ఘన స్వాగతం పలికారు. వేలాదిమంది జన సందోహంతో ర్యాంపు దగ్గర నుంచి ఉలవపాడు మండల పరిధి విజయసాయిరెడ్డి దాటే వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. భారీ క్రేన్ సహాయంతో గజమాలను విజయసాయిరెడ్డికి గుర్ర మధుసూదన్‌యాదవ్ వేయడం జరిగింది. విజయసాయిరెడ్డి, జిందాబాద్, బుర్రా మధుసూదన్‌యాదవ్ నాయకత్వం వర్ధిల్లాలి జయహో జగన్ అనే నినాదాలతో ఉలవపాడు మార్మోగింది. ఈ కార్యక్రమంలో కేశవరపు జాలిరెడ్డి, రామాల సింగారెడ్డి ఫజల్, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం



**కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజలకు వరం లాంటిదని డీఎల్‌డీపి డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ సచివాలయం-3లో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్-2 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆరోగ్యశ్రీ పరిమితి 5 లక్షలు ఉండగా.. ప్రస్తుతం దానిని ముఖ్యమంత్రి 25 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. పేద ప్రజలకు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఏ పథకం ప్రవేశపెట్టినా అది ఒక చరిత్రే అన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇంటి ముంగిటికే ప్రభుత్వ పథకాలు అందించాలనే ఉద్దేశంతోనే సచివాలయ, వలంటీర్ వ్యవస్థకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న ప్రసన్నకుమార్‌రెడ్డిని, అదేవిధంగా పార్లమెంట్ సభ్యులుగా విజయసాయిరెడ్డిని ఆదరించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం శిబిరంలో వైద్య పరీక్షలు చేసిన రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీ రామాంజనేయులు, ఉపసర్పంచ్ అహ్మద్, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

# అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలకు గ్రౌండ్ ఏర్పాటు



**కోవూరు, మార్చి 6 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ వైకేఆర్అండ్‌కే డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో మార్చి 8 నుంచి 10వ తేది వరకు జరగనున్న 70వ అంతర్ జిల్లాల పురుషుల కబడ్డీ చాంపియన్ షిప్ పోటీలకు సంబంధించి ఏర్పాటు చేయనున్న క్రీడా ప్రాంగణం పనులను బుధవారం కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి టి. లవకుమార్ పరిశీలన చేపట్టారు. మొత్తం ఈ పోటీలకు రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి పురుషుల కబడ్డీ జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయన్నారు. ఈ మూడు రోజుల పాటు ఫ్లడ్ లైట్ వెలుతురులో ఈ పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు కూడా చేపడుతున్నట్లు ఈ సవందర్భంగా ఆయన పేర్కొన్నారు. క్రీడాభిమానులు ఈ పోటీలను తిలకించి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు పి. డేవిడ్ జాన్సన్ , కార్యదర్శి విజయానంద్, గ్రౌండ్ ఇన్‌చార్జి ఎన్. అమర్, తదితరులు ఉన్నారు.

# వీపిఆర్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డితో భేటీ



**నెల్లూరు మార్చి 6, ప్రభాతవార్త-వైద్యం** రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నివాసంలో బుధవారం శ్రీధర్‌రెడ్డితో భేటీ అయ్యారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి శాసనసభ్యుడు శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు శాలువా కప్పి, పూల బొక్కేని అందచేసి సాదరంగా నివాసంలోకి స్వాగతం పలికారు. అనంతరం వారు రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించు కున్నారని సమాచారం. వారుతోపాటు డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్‌యాదవ్‌లు ఉన్నారు.

# శివరాజ్‌సింగ్ చౌహాన్ ఈనెల 9న నగరానికి రాక



**నెల్లూరు మార్చి 6, ప్రభాతవార్త-వైద్యం** మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ నెల్లూరుకి వస్తున్నాడని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి తెలిపాడు. బుధవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో వంశీధర్‌రెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని విఆర్సీ మైదానంలో సాయంత్రం 4గంటలకి కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, శక్తికేంద్ర కమిటీలతో సమావేశం అవుతారన్నాడు. ఈ కార్యమానికి రాష్ట్ర, జిల్లాలోని బీజేపీ పదాధికారులు, మండల అధ్యక్షులు, సీనియర్ కార్యకర్తలు, నాయకులు పాల్గొని ఆ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చాడు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని, ఇసుక, గ్రావెల్, మైనింగు మాఫియా కుంభకోణాలలో కూరుకుపోయిందని ఆయన ఆరోపించాడు. ఈ వైసీపీ ప్రభుత్వాన్ని త్వరలోనే ప్రజలు ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నాడు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరమ్మ, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు పొట్లూరి శ్రీనివాసులు, రఘునాథరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహనాయుడు, ఎంసీ పెంచలయ్య, ప్రధాన కార్యదర్శులు కాలం బుజ్జిరెడ్డి, గద్దం విజయకుమార్, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్‌కుమార్, దాసరి రాజేంద్రప్రసాద్, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసాయి దర్బార్‌లో వైభవంగా ఆనంద అగ్నిగుండ మహోత్సవం



నెల్లూరు,మార్చి6 ప్రభాతవార్త-విద్య నగరంలోని స్థానిక బాలాజీనగర్(పద్మావతినగర్) వెలసియున్న శ్రీ సాయిధర్బార్ అద్దాల మందిర ఆవరణలో బుధవారం శ్రీసాయినాధ స్వామి, శ్రీ పాండురంగ స్వామి వార్ల అగ్నిగుండ మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి నుండి బుధవారం వరకు గురు శ్రీ లక్ష్మీసాయి ఆధ్వర్యంలో పండరీ భజనలు నిర్వహించారు. కొల్లపూడి శ్రీను, తులసీరాం ల ఆధ్వర్యంలో జిలా నలుమూలలనుండి సుమారు 30మందికి పైగా పండరి భజన గురువులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా 300మంది కి పైగా భక్తులు పండరీ భజన నృత్యాలు గావించారు. లష్టలలక్ష్ముల అవతారాలు, శ్రీలక్ష్మీ నరసింహస్వామి అవతారం, శ్రీ కృష్ణలీలలు, ఘోరాకుంభార్ ఘట్టము,ఉగ్రహార నరసిం హస్వామి దండకము అందరికి విశేషంగా ఆకట్టుకున్నాయి. కాగా ఓం హర నారసింహ, రంగా రంగా పాండు రంగా నామస్మరణలతో 400మంది భక్తుల అగ్నిగుండ ప్రవేశాన్ని చేశారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసా దాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి ధర్బార్ మందిర చైర్మన్ మధుసాయి, గౌరవ సల హాదారులు కాబోలు రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రికి మొగిలిచర్లకు ప్రత్యేక బస్సులు



**కావలి, మార్చి 6 ప్రభాతవార్త** శివరాత్రి జాగరణకు మొగిలిచర్ల దత్తాత్రేయ క్షేత్రంకు వెళ్లే భక్తుల సౌకర్యార్ధం కావలి నుండి మొగిలిచర్లకు ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేస్తున్నట్లు కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఉదయం నుండి శనివారం మధ్యాహ్నం వరకు బస్సులు నడుపుతామన్నారు. కావలి నుండి లింగసముద్రం మీదుగా పది బస్సులు, కొమ్మి మీదుగా 8 బస్సులు, సాయిపేట నుండి ఏడు బస్సులతో మొత్తం 25 బస్సులు నడుపుతున్నామన్నారు. కావలి పెద్దపవని బస్టాండ్, కలిగిరి, కొండాపురం, లింగసముద్రం, తాతా హోటల్, మొగిలిచర్లలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి భక్తులు, ప్రయాణికుల సౌకర్యార్ధం వాలంటీర్లను అందుబాటులో వుంచుతామన్నారు. ఆర్టీసి బస్సులలో ప్రయాణం సురక్షితమని తెలిపారు.

# శ్రీసేవనాథం ట్రస్టు భవనానికి శంకుస్థాపన



**మనుబోలు, మార్చి 6, ప్రభాతవార్త** స్థానిక ఆంజనేయస్వామి దేవాలయం వద్ద బుధవారం ఉదయం శ్రీసేవనాధం ట్రస్టు ఆఫీసుకు భూమి పూజ చేశారు. శ్రీసేవనాధం ట్రస్టు వ్యవస్థాపకులు మాచిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి సమక్షంలో పూజారులు సాయికుమార్ శర్మ, హనుమయ్య స్వామి శాస్త్రోక్తంగా ఈ భూమి పూజకు శంకుస్థాపన చేశారు. మనుబోలు మండలంలో శ్రీసేవనాధం ట్రస్టు ఆధ్వర్యంలో గత నాలుగేళ్లుగా పలు సేవా కార్యక్రమాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రయత్నంలో శ్రీసేవనాథం ట్రస్టు మండల ప్రజలకు భాగా దగ్గరైంది. ఇందుకోసం వ్యవస్థాపకులు మాచిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి తన కార్యకలాపాలను విస్తరింపచేసేందుకు తన సొంత స్థలం 60 అంకణాలలో ఒక కోటి 20 లక్షల రూపాయలు ఖర్చుతో ఇక్కడ భవనం నిర్మించేందుకు పూనుకున్నారు. భవనం పూర్తయితే సేవనాథం ట్రస్టు సేవలకు ఉపయోగించుకుంటూ లోపల టెన్నీస్ కోర్టు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నిరాడంబరంగా జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం



**మనుబోలు, మార్చి 6, ప్రభాతవార్త** స్థానిక విష్ణుదేవాలయంలో బుధవారం మాఘమాసం ఏకాదశిని పురష్కరించుకుని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఆలయ అర్చకులు హనుమాచార్యులు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేకంగా అలంకరించి భక్తులు దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో సత్యనారాయణ స్వామి వ్రతం చేయడం వలన కలిగే లాభాలు, పుణ్య ఫలాలను భక్తులకు పూజారి హనుమాచార్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకట సాయి పవన్ కుమార్(పూజారి) పాల్గొన్నారు. భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు పెనుకొండ సుధాకర్, శాంతి దంపతులు అన్నదానం నిర్వహించారు.

# తెలుగుదేశం హాయంలోనే బిసిలకు పెద్దపీట : పోలంరెడ్డి దినేష్‌రెడ్డి



**బుచ్చి మార్చి 6 ప్రభాతవార్త** తెలుగుదేశం హాయంలోనే బిసిలకు పెద్ద పీట వేయడం జరిగిందని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పేర్కొన్నారు.5 వవార్డులో జరిగిన ప్రతి అడుగు ప్రజ కోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు జయహోబిసి కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు,కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు బిసిలకు కోసం కొని ముఖ్యమైన పధకాలు వివరించడం జరిగిందని అన్నారు.బిసిలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వనున్నట్లు ప్రకటించడం హర్షనీయమని అన్నారు.గతంలో తెలుగుదేశం పార్టీ హాయంలో కార్పోరేషన్లు ఏర్పాటు చేసి ఋణాలు ఇవ్వడం జరిగింది.జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో కార్పోరేషన్‌ల రుణాలు పూర్తిగా విస్మరించారని ఆయన విమర్శించారు.గతంలో బిసిలకు 34 శాతం రిజర్వేషన్ ఉంటే జగన్‌మోహన్‌రెడ్డి దానిని 24 శాతకు తగ్గించారని అన్నారు.చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగనే పెన్షన్ 4 వేలు చేయనున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 34 శాతం రిజర్వేషన్ చేస్తామని అన్నారు. బిసిలకు,మైనార్టీలను అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు.పెళ్లి కానుక 50 వేలు ఉండగా లక్షరూపాయాలు చేస్తామని హామి ఇచ్చారని అన్నారు.చంద్రన్న భీమా 10 లక్షలు చేస్తామని చంద్రబాబు హామి ఇచ్చారని అన్నారు.బిసి రక్షణ చట్టం కూడా తీసుకొని రావడం జరుగుతుందని అన్నారు.ఒసిలలో కూడా పేద వారు ఉన్నారని వారి కూడా 50 సంవత్సరాలకే ఇబిసి కింద పెన్షన్ ఇవ్వమని కోరుతున్నారని ఈ విషయం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకొని వెళతామని చెప్పారు. దుల్హన్ పథకానికి పిల్లల చదువు సాకు చూపించి జగన్‌మోహన్‌రెడ్డి ఇవ్వకుండా చేశారని అన్నారు.ముస్లీం కార్పోరేషన్ మొట్టమొదట రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కిందని అన్నారు. ఈకార్యక్రమంలో అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, మండల పార్టీ అద్యక్షలు ఎం.వి శేషయ్య, జిల్లా బిసి నాయకులు బత్తలహరికృష్ణా, వల్లూరు రాఘవరెడ్డి,కిషోర్,వల్లూరు శ్రీనివాసులు,మైనార్టీనాయకులు పాల్గోన్నారు.

# విజయసాయిరెడ్డికి ఘనస్వాగతం పలికిన కోవూరు ఎమ్మెల్యే



**కొడవలూరు మార్చి6 ప్రభాతవార్త:** వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి. రాజసభసభ్యులు ,నెల్లూరు జిల్లా కో-ఆర్డినేటర్ వేణుబాక విజయ సాయి రెడ్డి మొట్టమొదటిసారిగా నెల్లూరు పార్టమెం ట్ క్యాంపు కార్యాల యంనకు విచ్చేయు సందర్భంగా కొడవలూరు మండలం, నార్తరాజుపాలెం నేషనల్ హైవే వద్ద బుధవారం ఉదయం కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి వారికి ఘన స్వాగతం పలికి, పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రసన్న వెంట ఉన్న డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, కోవూరు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి , నియోజకవర్గం నాయకులు వారికి పుష్పగుచ్ఛం అందించి వారి వెంట 200 కార్లలో రాలీగా నెల్లూరు పార్లమెంట్ క్యాంపు కార్యలయంకు బయలుదేరినారు.

# నీ దాడులకు భయపడేదే లే



**నెల్లూరు మార్చి 6, ప్రభాతవార్త-వైద్యం** నువ్వు నాపై ఎన్నిసార్లు అధికారుల చేత దాడులు చేయించినా నేను భయపడేదే లేదని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ జగన్‌కి సవాల్ విసిరాడు. బుధవారం నగరంలోని 11, 52వ డివిజన్లలో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీది అరాచకపాలనని ప్రజా పరిపాలన కాదని, అసలు ప్రజల అవసరాలు తీర్చే ప్రభుత్వం కాదన్నాడు. కేవలం ప్రజల్ని హింసించి ఆపార్టీ తిప్పుకోవాలన్నదే వైసీపీ నాయకుల ఆలోచనన్నాడు. ప్రజలు వైసీపీ నాయకులు చేస్తున్న పనులన్నింటినీ గమనిస్తున్నారన్నాడు. ఎన్నికల్లో వారంటే ఏమిటో చూపిస్తారన్నాడు. నారాయణ గ్రూప్స్ పై ఎందుకు రైడ్ చేస్తున్నారో వారికే అర్థం కావడంలేదన్నాడు. స్కూల్ బస్సులకి ట్రాన్స్‌పోర్టు అంటున్నారని, అసలు ట్రాన్స్‌పోర్టుకి, డాక్టర్లు, వ్యాపారస్తుల ఇళ్ళలో సోదాలు చేసిన దానికి సంబంధం ఏమిటని ఆయన ప్రశ్నించాడు. ఏదైనా నోటీసులు ఇవ్వండని, అంతే కానీ నోటీసు ఇవ్వరని, ఏం చెప్పరని, ఏక్ థమ్‌గా 150మంది పోలీసులు నారాయణకి దగ్గరగా ఉండేవారిపై సోదాలు చేయడం ఏమిటని మండిపడ్డాడు. అసలు ఇది ప్రజాస్వామ్యమేనని విమర్శించాడు. గత వారంరోజులుగా నారాయణ విద్యా సంస్థలలో డ్రగ్స్ అమ్ముతున్నారని దాడులు చేసి, భీభత్సం సృష్టించి, మళ్లీ ఇప్పుడు గందరగోళం చేశారని విమర్శించాడు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపల ఎన్నిసార్లు దాడులు చేస్తారోనన్నాడు. ఏది ఏమైనా నగరాన్ని సర్వాంగ సుందరంగా దోమల రహిత నగరంగా తీర్చిదిద్దడమే నా ధ్యేయమని నారాయణ అన్నాడు.

# 10న జిల్లాస్థాయి నాన్ మెడలిస్ట్ బ్యాడ్మింటన్ పోటీలు



**నెల్లూరు,మార్చి6 ప్రభాతవార్త-విద్య** ఈనెల10న తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక నెల్లూరు క్లబ్‌నందు ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థాయి నాన్‌మెడలిస్టు బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించనున్నామని క్రేజీ షట్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పివి.నారాయణరావు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక నెల్లూరుక్లబ్‌లో టోర్నమెంట్ పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో ప్రప్రధమంగా 75 వేల నగదు బహుమతితో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో30,40,50,60 వయస్సుల వారు పాల్గొన వచ్చన్నారు. జిల్లాలోని క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో నిమ్మల వెంకటేశ్వర్లు, మోడీ శంకరనారాయణ, నాగం మల్లిఖార్జున, అక్కెం చంద్రశేఖర్‌రెడ్డి, సనత్‌కుమార్,శ్రీనివాస్, రమణ య్య, షామీర్‌ఖాన్, వరకుమార్, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం ఓ వరం...50 ఏళ్లకే పెన్షన్ అమలు హర్షణీయం



**కావలి, మార్చి 6 ప్రభాతవార్త** టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 50 ఏళ్ళకే బిసిలకు పెన్షన్ అమలు చేస్తామని ప్రకటించడం ఎంతైనా హర్షణీయమని కావలి టిడిపి బిసి నేతలు తెలిపారు. పెన్షన్ నెలకు 4 వేలకు పెంచడం, బిసిలపై తెలుగుదేశం, జనసేన ప్రభుత్వాలకు ఉన్నచిత్తశుద్ధికి ఇదొక నిదర్శనమని తెలిపారు. బుధవారం కావలి ముసునూరులోని టిడిపి కార్యాలయంలో టిడిపి కావలి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పుటూరు బాలగురుస్వామి, రాష్ట్ర బిసి సాధికార కమిటీ సభ్యులు కావేటి కోటయ్య, బిసి సెల్ కావలి పట్టణ అధ్యక్షులు గుండ్లపల్లి శివాజీయాదవ్, పట్టణ ఉపాధ్యక్షుడు పసుపులేటి చంద్రశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి వేటూరి శివకుమార్, బిసి సెల్ కావలి నియోజకవర్గం యువత అధ్యక్షుడు పూడిపర్తి మురళీకృష్ణలు మాట్లాడారు. బిసిలకు ప్రత్యేక చట్టం అమలు చేస్తామనడం ఓ వరమన్నారు. జగన్‌రెడ్డి పాలనలో 300 మందికి పైగా బిసిలు క్రూరంగా హత్యకు గురయ్యారన్నారు. బిసిలపై దాడులు, దౌర్జన్యాలు పేట్రేగిపోయాయన్నారు. అందుకోసం ప్రత్యేక రక్షణ చట్టం తెస్తున్నట్లు తెలిపారు. బిసి సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్ళలో లక్షన్నర కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం 75 వేల కోట్ల సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించిందన్నారు.టిడిపి అధికారంలోకి వచ్చాక బిసి సబ్‌ప్లాన్ నిధులు బిసిల కోసమే వినియోగించేలా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థలలో వైసిపి ప్రభుత్వం బిసి రిజర్వేషన్‌ను 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక 34 శాతం రిజర్వేషన్‌ను పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. చట్టసభలలో బిసిలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరుగుతుందన్నారు. అన్ని సంస్థలలో నామినేటెడ్ పదవులలో 34 శాతం రిజర్వేషన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. టిడిపి ప్రభుత్వం బిసిలకు పెద్దపీట వేసేందుకు సంసిద్ధంగా వున్నారన్నారు. రానున్న ఎన్నికలలో బిసిలందరూ చంద్రబాబునాయుడుని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు. కావలి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బిసిలందరం సైనికులుగా పనిచేసి కావలిలో టిడిపి జెండాను ఎగురవేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బిసి సాధికార సమితి సభ్యులు కమ్మిశెట్టి రమణయ్య, నియోజకవర్గ రజక సాధికార సమితి సభ్యులు గంజాం మహేష్ తదితరులు పాల్గొన్నారు. జయహో బిసి డిక్లరేషన్‌ను విడుదల చేశారు.

# దివంగతనేతలు వైఎస్ఆర్,ఎన్ఎస్ఆర్ విగ్రహాల ఆవిష్కరణ



**బుచ్చి మార్చి 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ పరిధిలోని ఇస్కపాళెం పంచాయితీ పరిధిలో వైసిపి నాయకులు కోడూరు మధుసూదన్‌రెడ్డి,చింతాల చలపతి నేతృత్వంలో వైసిపి కార్యాలయం,దివంగత వైఎస్ఆర్ విగ్రహం, దివంగత నేత నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి విగ్రహాలను కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి,కోవూరు నియోజకవర్గం యువజన అద్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి,చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇస్కపాళెంనాయకుల్ని అభినందించారు. ఈ సందర్భంగా వైసిపినాయకులు కోడూరు మదుసూదన్‌రెడ్డి మాట్లాడుతు నేతల విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు,పార్టీ కార్యాలయం ప్రారంభించేందుకు ఎంతో కృషి చేశాడని అభినందించారు. దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి. అపరభగరీదుడు,రైతు భాందవుడు,దివంగతనేత నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి విగ్రహం ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈకార్యక్రమంలో వవ్వేరు బ్యాంకు చైర్మన్ టంగుటూరు మల్లికార్జునరెడ్డి, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ కౌన్సిలర్లు షేక్.షాహుల్, మోర్ల మురళీ,చీర్ల ప్రసాద్‌యాదవ్, యరటపల్లి శివకుమార్‌రెడ్డి, బిట్రగుంట ప్రమీలమ్మ,ఎస్‌సిసెల్ విజిలెన్స్ కమీటి సభ్యురాలు బట్టా ప్రవల్లిక,బట్టా విల్సన్,వవ్వేరు బ్యాంకు డైరక్టర్ జైరామిరెడ్డి, కావలి వెంకటేశ్వర్లు,డాక్టర్ అల్లాబక్ష, చినబాబు, రేబాల నాయకులు దయాకర్‌రెడ్డి, పలువురు వైసిపినాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

# బీసీలకు 50 ఏళ్ళకే పించను



**నెల్లూరు మార్చి 6, ప్రభాతవార్త-వైద్యం** టీడీపీ అధికారంలోకి రావడంతోనే బీసీలకు 50ఏళ్ళలకే ఫించను అందించనున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ తెలిపాడు. బుధవారం నగరంలోని 52వ డివిజనులో అబ్దుల్‌అజీజ్ పర్యటించి, నారాయణని రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో బీసీలు ఎన్నో దాడులకు గురి అయ్యారన్నాడు. బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకొస్తామ న్నాడు. వైసీపీ ప్రభుత్వం రూ.75వేలకోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించిందన్నాడు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్‌ని వైసీపీ 34శాతం నుంచి 24శాతానికి కుదించిందని ఆయన ఆరోపించాడు. నామినేటెడ్ పదవుల్లో 34శాతం రిజర్వేషన్ అమలు, ఆర్ధికాభివృద్ధి, ఉపాధికి ప్రోత్సహాకాలను పునరుద్ధరిస్తామని అన్నాడు. చంద్రన్న భీమా పథకంలో రూ.10లక్షలు, పెళ్ళి కానుకలు లక్షకు పెంచి, శాశ్వత కులధ్రువీకరణ పత్రాలు అందచేస్తామని అజీజ్ వివరించాడు. ఈ కార్యక్రమంలో యశ్రబ్,వెంకయ్యయాదవ్, పాషామొహిద్దిన్, అఫ్జల్, సమీర్, రియాజ్,శిరీష,అయేషా పాల్గొన్నారు.

# పెంచలస్వామి సేవలో ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే బీజేంద్రరెడ్డి



**రాపూరు మార్చి 6ప్రభాతవార్త** ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీపెనుశిల లక్ష్మీనర సింహస్వా మివారిని బు ధవారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బీజేంద్రరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించు కున్నారు. కోనకు వచ్చిన ఎమ్మెల్యేకి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగ తం పలికారు. శ్రీపెనుశిల లక్ష్మీనరసింహస్వామి శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు శ్రీ ఆంజనే యస్వామి వారి ఆలయాలలో ప్రత్యేక పూ జలు నిర్వహించారు. స్వామి వారి ఆస్ధాన మండ పంలో వేదపండితులు వేదమంత్రచ్చోరణతో ఎమ్మే ల్యేకి,ఆయన కుటుంబసభ్యులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.